దయాకర్‌రెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

దయాకర్‌రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్/సూర్యాపేట రూరల్, అక్టోబర్ 17 : ఆత్మకూర్.ఎస్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిండెంట్‌గా పని చేస్తూ రిటైర్ అయిన ఉప్పల దయాకర్‌రెడ్డి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, ఎస్‌కే రఫీ, శ్రీనివాస్‌రెడ్డి, దేవరకొండ జనార్దన్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

నెమరుగొమ్ముల రజిత చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి : మండల పరిధిలోని తొండ గ్రామంలో నెమరుగొమ్ముల రజిత ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గురువారం పూల మాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్, నరోత్తమ్‌రెడ్డి, బర్ల వెంకన్న, గొలుసుల మల్లయ్య, దయా యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదోన్నతులతో బాధ్యత మరింత పెరుగుతుంది

- సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ

సన్మాన కార్యక్రమంలో సత్యనారాయణ

కోదాడ రూరల్, అక్టోబర్17 : ప్రభుత్వ అధికారులకు పదోన్నతులతో వారి విధుల పట్ల బాధ్యత మరింత పెరుగుతుందని సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ అన్నారు. మండల పరిధి నల్లబండగూడెం శ్రీసాయి మందిరంలో గురువారం 1980 – 81 బ్యాచ్‌కు చెందిన మిత్రులు ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు ఎస్ఐగా, పీఆర్‌టీఓ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన మాతంగి ప్రభాకర్, మునగాల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన పిడతల వెంకటేశ్వర్లు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆలయంలో దాత తొండపు రాంబాబు, కుమారుడు హర్షవర్ధన్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, మాజీ సర్పంచ్ ముండ్రా రంగారావు, అల్సగాని శరభయ్య, రమేశ్, శ్రీను, సుబ్బారావు, కనగాల నారాయణ, జూలూరి శ్రీనివాస్, కీసర మురళి, సత్యబాబు, కొల్లి ప్రమీల, బాలాజీదాస్, మాధవరావు, ఆదినారాయణ, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన కళా ఉత్సవ్ పోటీలు

రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు



సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 17 : విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయికి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా కో ఆర్డినేటర్ జనార్దన్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఓకల్ మ్యూజిక్‌లో కె.రశ్మిక (కేజీబీవీ నాగారం), ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్‌లో పి.అక్షయ్ (జడ్పీహెచ్ఎస్ బాలుర, కోదాడ), డ్యాన్స్‌లో కె.వర్ష (జయ హైస్కూల్, సూర్యాపేట), థియేటర్ మోనో యాక్షన్‌లో జి.హర్షిని (ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్), విజువల్ ఆర్ట్స్‌లో డి.సాధిక్ (జడ్పీహెచ్ఎస్ బాలుర, కోదాడ), ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్‌లో పి.హరీశ్‌కుమార్ (జడ్పీహెచ్ఎస్ బాలుర, కోదాడ) ఎంపికయ్యారు. నవంబర్ 1,2 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి దేవరాజ్, నాగరాణి, శ్రీదేవి, రేణుక, శైలజ, దీపాదేవి, విజయలక్ష్మి, ఉమ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన నేటి తరానికి ఆదర్శప్రాయం : సీఐ

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ చరమందరాజు, ఎస్ఐలు, జైభీమ్ యూత్ సభ్యులు

గరిడేపల్లి, అక్టోబర్ 17 : బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని హుజూర్‌నగర్ సీఐ గజ్జ చరమందరాజు అన్నారు. మండలంలోని గడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని చదువు ద్వారా ఏమైనా సాధించవచ్చు అని నిరూపించాలన్నారు. గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేశ్, పెన్‌పహాడ్ ఎస్ఐ రవీందర్, మాజీ ఎంపీపీ కటకం రమేశ్, గ్రామ పెద్దలు మాశెట్టి శ్రీహరి, ఆరెపూరి నారాయణ, మేకల శోభన్‌బాబు, జైభీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

- డిస్ట్రిక్ట్ ఎపిడెమియాలజిస్ట్ సతీశ్

చింతలపాలెం, అక్టోబర్ 17 : ఆరోగ్యానికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని డిస్ట్రిక్ట్ ఎపిడెమియాలజిస్ట్ సతీశ్ అన్నారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి వీధిని గురువారం ఆయన సందర్శించి, డయేరియా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండు డయేరియా కేసులను గుర్తించినట్లు తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆయన వెంట గణాంక అధికారి వీరయ్య, మెడికల్ ఆఫీసర్ సచిన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, మేళ్లచెర్వు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెయిల్ సూపర్‌వైజర్ రాజకుమార్, హెల్త్ అసిస్టెంట్ రాములు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీఎస్ ఉన్నారు.

క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు

సీఎం కప్–2024 ర్యాలీలో కలెక్టర్ తేజస్ నందలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేటలో సీఎం కప్ –2024 టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట, అక్టోబర్ 17 : క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సీఎం కప్ – 2024 టార్చ్ రిలే ర్యాలీని గురువారం స్థానిక ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద వెలిగించి ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ ర్యాలీ ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కొత్త బస్టాండ్ వరకు సాగింది. కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ నందకిశోర్, నోడల్ అధికారి మధు, క్రీడా పాఠశాల అధికారులు ఆర్‌కే బోస్, ఎండీ గౌస్, డీవైఎఓ రామచంద్రరావు, అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, క్రీడాకారులు, పీఈటీలు, పాల్గొన్నారు.

పిల్లలందరికీ పోషకాహారం అందాలి

జిల్లాలోని పిల్లలందరికీ నాణ్యమైన పోషకాహారం అందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం రాష్ట్రీయ బాల స్వస్థ్య (ఆర్‌బీఎస్‌కే)పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీఎస్‌కే పిల్లల జీవన నాణ్యతను మెరుగుపర్చి సమగ్ర సంరక్షణ అందించే కార్యక్రమన్నారు. పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, వైకల్యంతో అభివృద్ధి ఆలస్యం, గుండె, చర్మ, డెంటల్ వంటి 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను పుట్టిన నాటి నుంచి 18 సంవత్సరాల పిల్లలకు ముందస్తుగా గుర్తించి చికిత్స చేయనున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 9 ఆర్‌బీఎస్‌కే బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఎంహెచ్ఓ కోటాచలం, డీడబ్ల్యూఓ నరసింహారావు, ఆర్‌బీఎస్‌కే కోటిరత్నం, వైద్య, శిశుసంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రశ్నిస్తే దాడులు సరికాదు

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ బీఆర్ఎస్ పోరాటం
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

శ్రీరామ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి, అక్టోబరు 17: అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రతిపక్ష కార్యకర్తల మీద కాంగ్రెస్ నాయకుల దాడి సరికాదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండలంలోని చనుపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు వడిగ శ్రీరామ్‌ను గురువారం పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధిని ప్రశ్నించిన శ్రీరామ్‌పై అధికార పక్ష నాయకుల దాడిని ఖండించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ కాంగ్రెస్ నాయకులు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఇరువురు కొట్టుకుంటే బీఆర్ఎస్ నాయకులపై మాత్రమే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. చట్టాలు అందరికీ సమానమని, పోలీసు అధికారులు పద్ధతి మార్చుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన వరద బాధితులకు పరిహారం ఎందుకు అందలేదో అధికార పార్టీ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షుడు అప్జల్, బీఆర్ఎస్ నాయకులు వీరయ్య, వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, భిక్షం, ఏడుకొండలు, సైదులు, పూర్ణచందర్ రావు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

సూర్యాపేట టౌన్ : వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాల్మీకి కులస్తులు

సూర్యాపేట, అక్టోబర్ 17 : వాల్మీకి మహర్షి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకొని వారి మార్గంలో పయనించాలన్నారు. మహనీయుల చరిత్రను కరపత్రాల్లో ముద్రించి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిని అనసూయ, ఎస్సీ సంక్షేమ అధికారి లత, డీఆర్‌డీఓ అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, చల్లమల్ల నర్సింహ, దాసరి వెంకన్న, కీర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో

సూర్యాపేట టౌన్ : వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహ, డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, ఏఓ మంజు భార్గవి, ఆర్ఐలు నారాయణరాజు, నరసింహ, సెక్షన్ సూపరింటెండెంట్ డీపీఓ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో

సూర్యాపేట టౌన్ : పట్టణంలోని 21వ వార్డు వాల్మీకి కాలనీలో బాల్మీకి సంజయ్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం వాల్మీకి కులస్తులు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాల్మీకి రాంనివాస్, మోహన్‌పాల్, మధు, సునీల్, విజయ్, పవన్, గణేశ్, విశాల్, అర్జున్, రాహుల్, అభిషేక్, నరేశ్, నాగప్రసాద్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండల పరిషత్, తాసీల్దార్ కార్యాలయాల్లో గురువారం వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, డిప్యూటీ తాసీల్దార్ కరుణ శ్రీ, ఆర్ఐలు, సీతయ్య, శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : తాసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తాసీల్దార్, సిబ్బంది

రామాపురం నుంచి రత్నవరం వరకు రోడ్డు వేయాలని నిరసన

నడిగూడెం, అక్టోబర్ 17 : రామాపురం నుంచి రత్నవరం వరకు రోడ్డు నిర్మించాలని రామాపురం గ్రామస్తులు కోరారు. అధ్వానంగా ఉన్న రోడ్డుపై గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల క్రితం కొమరబండ మేజర్ కాల్వ పూడికతీత బురద మట్టిని రోడ్డుపై వేయడంతో ఆ రోడ్డుపై నిత్యం పొలాలకు వెళ్లే రైతులు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరికొన్ని రోజుల్లో వరికోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ రోడ్డు గుండా ట్రాక్టర్లు, కోత మిషన్లు వెళ్లలేని పరిస్థితి ఉంటుందని వాపోయారు. తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి డీఎంఎఫ్టీ ద్వారా సుమారు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. రైతులు ఈద శ్రీనివాస్‌రెడ్డి, మరెడ్డి పిచ్చిరెడ్డి, ఎనుగుల సైదయ్య, ఈద సూర్యనారాయణరెడ్డి, రణబోతు రాంరెడ్డి, మందుల శ్రీను, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలతో మోదీ ప్రభుత్వం

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లెవెంకటరెడ్డి

మాట్లాడుతున్న పల్లె వెంకటరెడ్డి

మేళ్లచెర్వు/హుజూర్‌నగర్,అక్టోబర్ 17 : కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని రామాపురంలో గురువారం జరిగిన ఆ పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మేళ్లచెర్వు, హుజూర్‌నగర్ మండల కార్యదర్శులు సైదులు, హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, మురళి, ప్రకాశ్, లక్ష్మయ్య పాల్గొన్నారు. అలాగే హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహా సభలకు వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం సీపీఎం మూడో శాఖ కార్యదర్శిగా దుగ్గి వేణు, సహాయ కార్యదర్శిగా మీసాల వీరబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, హుస్సేన్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలను అరికట్టాలి : సీపీఎం

మద్దిరాల : పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తాసీల్దార్ వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, పాల్వాయి కవిత, బ్రహ్మం, మీనయ్య, వీరన్న ఉన్నారు.

నివాళి : మండలంలోని గోరెంట్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు బద్దం పూలమ్మ ఇటీవల మరణించగా ఆమె సంస్మరణ సభ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరై నివాళులర్పించారు.

మద్దిరాల : తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

డీజే యజమానికి రూ.30వేలు ఫైన్

గరిడేపల్లి, అక్టోబర్ 17 : మండలంలోని కీతవారిగూడెంలో ఇటీవల అనుమతులు లేకుండా డీజే నిర్వహించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యక్తిని గురువారం తాసీల్దార్ కవిత ముందు హాజరు పరచగా ఆమె రూ.30వేలు జరిమానా విధించారు. అనుమతులు లేకుండా డీజే నిర్వహించబోమని నెల రోజుల క్రితం తాసీల్దార్ దగ్గర రూ.లక్ష పూచీకత్తుపై బైండోవర్ చేసిన తర్వాత కూడా డీజే నడుపడంపై చర్యలు తీసుకున్నారు. అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చలికంటి నరేశ్ హెచ్చరించారు.

నల్లా బిల్లులు చెల్లించకుంటే డిస్ కనెక్షన్ : సూర్యాపేట మున్సిపల్ కమిషనర్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 17 : గృహ యజమానులు నల్లా బిల్లులను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో నల్లాను డిస్ కనెక్షన్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి నల్లా బిల్లు బకాయిలను వెంటనే మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్, సంబంధిత బిల్ కలెక్టర్లకు చెల్లించి రసీదు పొందాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలి : ఎంఈఓ

నడిగూడెం, అక్టోబరు 17 : విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఎంఈఓ ఉపేందర్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఎంపీపీఎస్ సిరిపురం పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే తీరును పరిశీలించారు. ఆయన వెంట సీఆర్పీ గోవర్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు, సుజాత, వెంకన్న ఉన్నారు.

మహాప్రస్థానంలో పరిశుభ్రత

మఠంపల్లి, అక్టోబర్ 17 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని మహాప్రస్థానంలో దహన సంస్కారాలు చేసే సిమెంట్ దిమ్మెపై భారీగా మట్టి పేరుకుపోయింది. దాంతో సాగర్ సిమెంట్స్ సహకారంతో మట్టిని పొక్లెయిన్‌తో తొలగించి పరిశ్రమ వాటర్ ట్యాంకర్ ద్వారా శుభ్రం చేశారు. మహా ప్రస్థానంలోని పరిసరాల్లో పిచ్చిచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్స్ పరిశ్రమకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ మాదిగ సైన్యం జిల్లా అధ్యక్షుడిగా చింత నవీన్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 17 : తెలంగాణ మాదిగ సైన్యం జిల్లా నూతన కమిటీని గురువారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రావ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చింత నవీన్, ఉపాధ్యక్షుడిగా పాలడుగు శ్రీకాంత్, సూర్యాపేట మండల అధ్యక్షుడిగా చెరుపల్లి గణేశ్, ఉపాధ్యక్షుడిగా జగదీశ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల రవన్న మాదిగ నియామకపత్రం అందజేశారు. టీఎంఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జంపాల జానయ్య, బాలకృష్ణ, కేశవులు, నాగరాజు, వెంకన్న, సాగర్ నియోజవర్గ అధ్యక్షుడు కొండేటి హరికృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

నడిగూడెం, అక్టోబర్ 17 : నడిగూడెం మండలం తెల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న కొల్లు అప్పారావు రాజ్యలక్ష్మి కుమారుడు ఐపీఎస్ కొల్లు సురేశ్ కుమార్ పాఠశాలకు గురువారం కంప్యూటర్ ప్రింటర్‌ను అందించారు. ఆయన తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లాపల్లి పద్మావతికి బహూకరించారు. గతంలో కూడా పాఠశాలకు డెస్క్ బెంచీలను, మినరల్ వాటర్ ప్లాంట్‌ను, కుట్టు మిషన్లు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించారని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, కొంపెల్లి శ్రీనివాస్‌రావు, సరళ, సీతారామయ్య, శ్రీహరి, యాదగిరి, సీఆర్పీ నందిగామ రామారావు, రజియాబేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే చెల్లించాలి

- సూర్యాపేటలో ప్రైవేట్ కళాశాలల భారీ బైక్ ర్యాలీ

సూర్యాపేటలో బైక్ ర్యాలీ అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు

సూర్యాపేట టౌన్/సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 17 : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్, జిల్లా జనరల్ సెక్రటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యుడు తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కళాశాలల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ఎన్టీఆర్ పార్క్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు అద్దెలు చెల్లించలేని దుస్థితి దాపురించిందని, అధ్యాపకులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని వాపోయారు. కనీసం అప్పు చేసి చెల్లిద్దామన్నా ఎవరూ ఇవ్వడం లేదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులను రోడ్డున పడేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల నిర్వాహకులు పి.అనిల్‌కుమార్, తన్నీరు ఉపేందర్, త్యాగరాజు, టి.నరేందర్, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, పి.నగేశ్, జి.రమాదేవి, సత్యంబాబు, యాదవరెడ్డి